# కర్ణోపదేశం

## ప్రాచీన గాథాలహరి

**పి. గణపతిశాస్త్రి**

౧

కౌరవసభలో శ్రీకృష్ణుని రాయబారం బూడిదలోపోసిన పన్నీరయిపోయింది. అయినా అతని ముఖంలో చిరునవ్వులాగే కలువపూరేకలా తళతళలాడింది. తిరిగి మరలిపోతూంటే ధృతరాష్ట్రాది కౌరవ్యులంతా సగౌరవంగా అతని వెంటవెంటనే నడిచి వెళ్ళారు. వాసుదేవుడు వారందరినీ మరలిపోవలసినదని ప్రార్థించాడు. వారొకరొకరే తిరుగుముఖం పట్టారు.

అంతలో శ్రీకృష్ణుడు కర్ణునివైపు చూచాడు.

“నన్నింకా కొంతదూరం సాగనంపిన పిమ్మట తిరిగి వెళ్లిపోదువుగానిలే!”

అని కొంచెం వ్యంగ్యధోరణిలో తనవెంట రావలసిందని ఆహ్వానించాడు. కర్ణుడుమరి నాలుగడుగు లతనితో నడిచి రథందాకా వెళ్లాడు.

వాసుదేవు డెంతో గౌరవంతో కర్ణునికి తన కుడిచేయి అందిచ్చాడు. అతన్ని తన సరసనే రథంమీదనే కూర్చోబెట్టుకున్నాడు.

సాత్యకి వారి ధోరణి గ్రహించి మరి ఒక రథం అధిరోహించి వారికి కొంచెం దూరంగా తన రథం నడిపించాడు. శ్రీకృష్ణకర్ణు లెక్కిన రథం నెమ్మది నెమ్మదిగా హస్తినాపుర రాజవీథులు దాటిపోయింది.

హస్తినాపుర పౌరులా రథంవైపు చూచి తలకొకవిధంగా మాట్లాడుకున్నారు.

“శ్రీకృష్ణు డంతటివాడు స్వయంగా సంధిచేయడానికని వచ్చినా లక్ష్యపెట్టక కౌరవులాయనమాటలు పెడచెవిని పెట్టారే! వీరి మూలంగా ఇంకా ఎంత జనక్షయం కాగలదోగదా! అహా! ఇలాంటివా రెక్కడైనా ఉన్నారా?”

ఆ విధమైన ప్రసంగా లప్రయత్నంగా పౌరజానపద సమూహాలలోనుండి వెలువడి గుసగుసలుగా రొదగా నాలుగువైపులా వ్యాపించాయి. క్రమంగా శ్రీకృష్ణకర్ణు లెక్కిన రథం హస్తినాపురం పొలిమేర దాటి దూరంగా వెళ్లిపోయింది.

శ్రీకృష్ణు డంతవరకు కర్ణునితో ఇష్టాగోష్ఠి ప్రసంగం సాగిస్తూనే ఉన్నాడు. ఆ ప్రసంగం చల్లచల్లగా తానుద్దేశించిన విషయానికి తీసుకువచ్చాడు.

“కర్ణా! నీవు ధర్మవేత్తవు. పెద్దలమాటలంటే, అత్యంత గౌరవం కలవాడవు!”

అని కర్ణునివైపు చూచి ఒక చిరునవ్వు నవ్వాడు. కర్ణునికి శ్రీకృష్ణు డీవిధంగా ప్రసంగం మార్చివేయడానికి కారణమేమో తెలియలేదు. అలాగే జిజ్ఞాసాదృష్టితో శ్రీకృష్ణుని మాటలు విన్నాడు.

శ్రీకృష్ణుడు నెమ్మదిగా కథలోకి దిగాడు.

“నీవు మంత్రబలంవల్ల మార్తాండునికీ, కుంతీదేవికీ జన్మించిన కుమారుడవు. అందుచేత పాండురాజు జ్యేష్ఠపుత్రుడవు! ఇది ధర్మానుమతమైన విషయం.

“నేనీవిషయం ఇంకా పాండవుల కెవరికీ తెలియచెయ్యలేదు. వారీ సంగతి గ్రహించిన ఈ తత్క్షణంలో నీ పాదాలకు సాగిలపడగలరు. పుత్రమిత్రబంధు పరివార సహితంగా నీకు పట్టాభిషేకంచేసి నీ అడుగులకు మడుగు లొత్తుతూ ఉండగలరు.”

ఆ ప్రసంగం విని కర్ణు డాశ్చర్య సముద్రంలో మునిగిపోయాడు. మళ్ళీ వాసుదేవుడు కర్ణుని చెవికి కొంచెం దగ్గరిగా జరిగి తన కర్ణోపదేశం ఉపక్రమించాడు.

“స్వయంగా నా హస్తాలతో నేను నీకు పట్టాభిషేకంచేస్తాను. సాక్షాత్తు యుధిష్ఠిరుడే యువరాజై నీ రథంమీదనిలబడి సవినయంగా నీకు వింజామరలు వీచుతూండగలడు. మేమంతా నీ వెనక వెనకనే అనుసరించి రాగలము. ఇంతటి మహామహేంద్ర వైభవం అనుభవించే అదృష్టం నీకు పట్టనున్నది! కొంచెం నిదానించు ఆలోచించుకో!”

అదివిని కర్ణు డొక్క చిరునవ్వు నవ్వాడు. “కృష్ణా! నీవు చెప్పిన నా జన్మవృత్తాంతం నే నింతకుపూర్వం కొంచెం చూచాయగా వినకపోలేదు.

కుంతీదేవి నన్ను కన్న కనికరమైనా లేకుండా నదిలో విడిచివేసి వెళ్ళిపోయింది. సూతునిభార్య రాధాదేవి నన్ను కన్నకొడుకుకన్నా ఎక్కువ ఆప్యాయతతో పెంచి పెద్దవాణ్ణి చేసింది. ఇంతవరకు ఆమె నన్ను తన కడుపున పుట్టిన కుమారునికన్నా ఎక్కువ ప్రేముడితో పెంచింది. ఇటువంటి సమయంలో నన్నావిధంగా పెంచి పెద్దవాణ్ణి చేసిన నా తల్లిదండ్రుల ఆశలన్నీ అడియాసలుచేసి ఈ వేళ ఈ విధంగా పాండవులతో చేరిపోవడం ధర్మమేనా? నేను ధర్మవేత్తనని నీవేఅన్నావు. నీవు చెప్పినది ధర్మసమ్మతమేనా?”

శ్రీకృష్ణు డతనిమాటలువిని మొట్టమొదట కొంచెం ఆశ్చర్యపోయాడు. ఆ పైన కర్ణునిపై అతనికిగల ఆదరాభిమానా లినుమడించాయి. తిరిగీ అతనికి బాగా దగ్గరగా జరిగి నెమ్మదిగా చెవిలో ఊదాడు.

“నేను చెప్పేది కొంచెం జాగ్రత్తగా మనం చెయ్యి. తొందరపడకు. నీకు మహాసామ్రాజ్యాభిషేక గౌరవమే కాక మరి ఒక అదృష్టం కూడా కలిసి వస్తుంది. ద్రౌపదీదేవి కూడా నిన్నొక అరవభర్తగా స్వీకరించగలదు! తెలిసిందా! నామాట విను. జాగ్రత్తగా ఆలోచించుకో!”

అలాగ ఎంతో ఆప్యాయంగా కర్ణుని దగ్గిరగాజరిగి అతిరహస్యంగా చెవిలో ఉపదేశం చేసినా కర్ణుని ముఖం ఎక్కడా చెక్కుచెదరలేదు. శ్రీకృష్ణు డతని గాంభీర్యము, గుండెనిబ్బరము, ఔదార్యము చూచి లోలోపల ఎంతో మెచ్చుకొన్నాడు. ఇటువంటి మహావీరుడు, ధీరుడు, ఉదారుడు, ధార్మికుడు పాండవుల పక్షాన నిలిచి పోరాడితే పాండవులకు దిగ్విజయం కరతలామలకం కాగల దని ఉవ్విళ్ళూరి పోయాడు.

కాని ద్రౌపదీదేవి విషయం ఎత్తగానే కర్ణునికి కలిగిన ఆశ్చర్యానికిక అంతులేదు. శ్రీకృష్ణు డీవిధంగా స్వతంత్రించి ద్రౌపదీదేవి విషయం ప్రసంగించడానికి ఆధారం ఏమా అని అత డెంతో మథనపడ్డాడు. ఎంత

# ★ కర్ణోపదేశం ★

నీవటికి అతనికేమీ అవగాహన కాలేదు. అనుకొన్నాడు. కాని ఆ భావమేమీ పైకి మాయావి వాసుదేవుడెంతటికైనా తగినవాడే బల్లడి కానీయలేదు.


## జీవితమును మలబద్ధకము భారముగా చేయనీయకండి.




తలనొప్పులు, కోపిష్ఠితనము, అజీర్ణమాంద్యము, నిస్సత్తువ, మందగొడితనము ఇటువంటి కిరంములోని అనేకరుగ్మతలు వర్ధమానముకావచ్చును. కాని మలబద్ధకము మీ జీవితాన్ని పెద్ద భారముగా చేయవలసినదేమీ లేదు. బ్రూక్లాక్స్ సేవించగనే తిరిగి నట్టిన చేకూరును. రుచికరమైన చాక్లెట్ నిరోధనకారి మలాశయము శక్తివంతమైన కలిపిన పదార్థమును నిర్మూలముగా తొలగిస్తుంది. ఈ రాత్రి ఒక చిన్న ముక్క వేసుకోండి. రేపు ఎంత సులభంగా, ఎంత హుషారుగా వుంటారో గమనించండి.

కాని తప్పక తీరిగేది బ్రూక్లాక్స్ అని మాత్రం గుర్తించుకోండి.

బ్రూక్లాక్స్
మిమ్ము రాత్రికి రాత్రి
సరిదిద్దును
(వెస్ట్ మినిస్టర్ లాబొరేటరీస్ లిమిటెడ్, లండన్ వారి నిర్మాణము)
ఏజంట్లు:
ఓరియంటల్ మర్కెంటైల్ ఏజన్సీ,
99 A, అర్మీనియన్ వీధి,
మద్రాసు 1.

DNA 19



## కుటుంబ నియంత్రణం
## గర్భనిరోధానికి

స్త్రీలు సేవింపదగిన ఔషధము స్పెక్ టేబ్లెట్స్ (రిజిష్టర్డ్) గర్భమురాకుండేందుకు తేలికగా నోటిలో వేసుకొని మింగే మందు 12 రోజులు మందు వాడిన యెడల గర్భధారణ కాకుండా చేయును..

పూర్తికోర్సు ప్యాకెట్టు 24 మాత్రలు వెల రు 12/- పోస్టేజి అదనము ప్రతిచోట దొరుకును

ఇండియాలోను, విదేశాలలోను ఈమందువాడినవారు అయాచితంగా అనేక యోగ్యతాపత్రము లను పంపియున్నారు...




SEENU & CO.,
28 K TANDAVARAYA GRAMANI ST. MADRAS-21.
GRAMS: ORCAS, (ESTD 1946), PHONE 55357.
(ADVT PERMITTED UNDER G.O. MS. NO 431, HEALTH.)



దేశసౌభాగ్యానికి జాతీయ ప్రోత్సాహము ఎంతో అవసరం

అలాగే ఆంధ్రాభ్యుదయానికి ఆంధ్ర సంస్థలను ఆంధ్రులు ప్రోత్సహించుటకూడా చాలా అవసరం.

ఎల్లవేళలా మీ ఆరోగ్య రక్షణకు వలయు సమస్తమందులను సరసమైన ధరలకు విక్రయించు ఏకైక

ఆంధ్ర సంస్థ

## స్వామి సన్స్

మందుల వ్యాపారులు

అబీడ్ రోడ్డు, హైదరాబాదు, (దక్కన్.) ఫోన్: 5498


౨

అంతలో శ్రీకృష్ణుడు తన్ని మళ్లీ హెచ్చరించాడు:

“కర్ణా! నేను చెప్పేవది జాగ్రత్తగా మన నం చేసుకో! నీ హితంకోరి చెబుతున్నాను సుమా!” అని నిశితంగా కర్ణుని విశాలనేత్రాల వైపు చూచాడు. కర్ణు డలాగే నిర్లిప్త దృష్టితో శ్రీకృష్ణునికి సమాధానం ఇచ్చాడు:

“నేను సూతకులంలో జన్మించిన వాడ నని తెలిసినా దుర్యోధన చక్రవర్తి నన్ను నదించి కించపరచలేదు. తన కుమారుల కన్నా తమ్ముల కన్నా నన్నెన్నో మడుగు లెక్కువగా గౌరవించాడు. పైగా నన్నంగ రాజ్యాధిపతిగా అభిషేకించాడు. ఇంతే గాదు. ఇప్పటికైనా నేనే అర్జునుణ్ణి జయించగలనని నామీద కొండంత ఆశ పెట్టుకుని కూర్చున్నాడు. సరిగా ఇలాంటి యుద్ధప్రారంభ సమయంలో అతన్ని విడిచి పెట్టి వెళ్ళిపోవడం న్యాయ్యమేనా? నీవే చెప్పు!”

అతని వాగ్ధాటివిని వాసుదేవుడు నిరు త్తరుడైనాడు. అవేశంగా సమాధానం చెప్పిన అతని నిక ఏవిధంగా పాండవులతో చేర వలసిందని ప్రోత్సహించగలడు:

తిరిగీ కర్ణుని ధీర గభీరవాణి శ్రీకృష్ణుని శ్రుతిపుటారంలో మారుమోగింది:

“నేను, అర్జునుడు ఒకరొకరితో పోరా డక తప్పదు. మా యిద్దరి యుద్దము విధి విహితము. మే మిద్దరము ఒకరొకరి కెదురుగా నిలిచి పోరాడగలమని పృథివిలో గల జనానీకం అంతా ఎదురు తెన్ను లు చూస్తున్నారు ఇలాంటి విషమ సమ యంలో నేను పాండవులతో చేరిపోతే వారంతా విరగబడి నవ్వరా! నేను పాండ వులలో చేరినపక్షంలో అది అర్జునునికే అప కీర్తి! ఇక నామాట వేరే చెప్పాలా?”

అతని ధీర చిత్తవృత్తి చవిచూచిన శ్రీ కృష్ణుడు తిరిగీ ఏదో చెప్పబోయాడు.

తిరిగీ కర్ణుడందుకొన్నాడు.

“నేను తన కన్నగారినని తెలిస్తే ధర్మరా జిక ఏ సింహాసం పెట్టుకొని రాజ్యభారం వహి స్తాడు? కాని ధర్మమూర్తి అయిన ఆ ధర్మాత్ముడే పృథివీరాజ్యభారం వహించ గల సమర్థుడు. సర్వులకు అదే శ్రేయ స్కరం!”

కర్ణు డీవిధంగా నిర్లిప్తంగా, నిష్క ర్షగా ప్రసంగించగలడని కృష్ణు డూహించ లేదు. ‘చివరకి ధర్మరాజే జయించగలడని కర్ణుడే అంగీకరిస్తున్నాడే! ఇదేమిటీ విచిత్రం!’

అని అలాగే విస్తుపోయి కర్ణుని వైపు చూచాడు. కుంతీపుత్రు డంతటితో తన ప్రసంగం ముగించలేదు:

“శ్రీకృష్ణా! నేనింకొక ముఖ్యవిషయం నీ కెరిగిస్తున్నాను. నా కీసంగతి తెలియ

దని భావిస్తున్నావేమో! అది సరికాదు. నాకన్నీ తెలుసును ఈమహాయుద్ధయజ్ఞంలో ధర్మరాజు కౌరవ పశుసంహారం చెయ్యబోతున్నాడు. దానికి నీ పుత్రద్వష్టవు ధర్మపుత్రుని సహోదరులంతా ఋత్విక్కులు. ఇది అవశ్యము జరగబోయేవిధినిర్ణయము! ఇదంతా నాకు తెలియకపోలేదు.

ఆ యుద్ధ యజ్ఞంలో పవిత్రమైన కురుక్షేత్రంలో మడిసిన మావంటివారంతా అవలీలగా పుణ్యలోకాలకు చేరుకోగలరు! ఇదిఅంతా నాకింతకుముందే తెలుసును! అందుకనే నీమాట చెవిని పెట్టదలుచుకోలేదు. అంతే!"

అతి జావిధంగా నిష్కర్షగా మాట్లాడిన తరువాత శ్రీకృష్ణుడిక ఏమనగలడు? అందుచేత నెమ్మదిగా బుజ్జగిస్తూ బతిమాలుకొన్నాడు:

"నాయనా! కర్ణా! ఎంతచెప్పినా నీవు నామాట విననుండా ఉన్నావుగదా! చివరికిదంతా నీకొక మహాసంతాప కారణంగా పరిణమించగలదుసుమా! అర్జునునిపై పట్టరాని రోషంతో నీ వివిధంగా వెనకముందులు చూచుకోకుండా మాట్లాడుతున్నావు. నీ వతనితో యుద్ధంచేసినపక్షంలో పరాజయమో మృత్యువో సంప్రాప్తించి తీరుతుంది. అంతే! నేను రథసారథినై ఉండగా అర్జునుణ్ణి జయించడం నీతరమా? ఏమైనా చిట్టచివరికి పాండవ విజయం తథ్యం!

"సరే దానికేమిగాని ఇక ఏడెనిమిది రోజులలో అమావాస్య రానున్నది. అప్పటికి కౌరవులనందరినీ యుద్ధసన్నద్ధులు కావలసిందని హెచ్చరించ వలసింది!"

అయినా కర్ణుడు చలించలేదు.

"వాసుదేవా! నాకింతకుపూర్వమే కొన్ని అపశకునాలు కనిపించాయి అవి చూడగానే యుద్ధం తప్పదనీ, దానిలో కౌరవపరాజయంతప్పదనీ నిశ్చయించాను.

ఇంతకీ దీనికంతటికీ నేను, దుర్యోధనుడు, శకుని కారణభూతులంగదా! ఇలాంటివాణ్ణి నేనెలాగ పాండవులతో చేరగలను! నీవిక నాకేమీ చెప్పవద్దు! నేనిక నీమాట వినేదిలేదు."

అని కర్ణుడు శ్రీకృష్ణుని సగౌరవంగా కౌగలించుకొని అతని దగ్గర సెలవుతీసుకొన్నాడు 'ఈ యుద్ధసముద్రం నుండి బయటపడినతరవాతనో, పరలోకంలోనో, నీ పునర్దర్శనం!' అని తన రథం ఎక్కి హస్తినాపురానికి మరలిపోయాడు.

## 3

ఆ మరునాడు కర్ణుడు తెల్లవారుఝామునే లేచి భాగీరథి నదీతీరానికి వెళ్ళి స్నాన సంధ్యాదుల నిర్వర్తించుకొని మహామంత్ర జపం చేసుకొంటూ నిశ్చలధ్యాన ముద్రలో మునిగిపోయాడు.

కృష్ణుడు తిరిగివెళ్ళిపోయినప్పటినించీ పాండవులపై కర్ణుని క్రోధావేశ రోషాలు తెలుసుకొని కుంతీదేవి లోలోపల కుమిలిపోతూనే ఉంది. అతడు కేవలం పాండవ సంహారం కోసమే యుద్ధోత్సాహంతో ఉవ్రూతలూగుతున్నాడని కూడా ఆమె ఎరుగును కనక నెమ్మదిగా అతనిని వెతుక్కుంటూ అక్కడికి వచ్చింది ఆనాడు కర్ణునికి జన్మవృత్తాంతం వెల్లడించి నెమ్మదిగా పాండవపక్షంవైపు తిప్పివేసుకోవాలని నిశ్చయించింది. అతని జపం ముగిసేవరకు అలాగే అతనికి వెనకగా నిలబడి జపావసానకాలం నిరీక్షించింది.

కొంతసేపటికి కర్ణుడు తన జపం చాలించి లేచి నిలుచున్నాడు. వెంటనే కుంతీదేవి అతని కెదురుగావచ్చి నిలబడింది.

చూచీ చూడగానే కర్ణుడామెకు సాష్టాంగ నమస్కారం చేశాడు. సాష్టాంగ నమస్కారంచేసి వారందరు తమ కుల



సాముద్రికం

చిత్రకారుడు: శ్రీ వడ్లమాని మధుసూదనరావు, హైదరాబాదు.

## వ్రాయని కవిత

మహాకవికి సన్మానం జరుగుతోంది. ఇంకో మహాకవి ఉపన్యసిస్తూ ఇలా అన్నాడు. "మహాకవి కవిత్వమంటే నాకు చాలా ఇష్టం. నేను ఆయన పద్యాలు చాలామటుకు జాగ్రత్తగా చదివిచూశాను. చదివిన మీదట నాకేమని తోచిందంటే, ఆయన మంచి ఉత్సాహంగా పద్యాలు రాయగలరు; మంచి శక్తిగలవారు. వెనకటికి కీట్సు శ్రుతగానంకంటే అశ్రుతగానం మధురతరమన్నాడు. మన మహాకవి పద్యాల్లోకూడా జాగ్రత్తగా వెతగ్గా కొన్ని మంచి పద్యాలు కనిపించాయి. ఆయన ఏకారణం చేతనో వాటిని రాయక్కుండా వదిలేశారు."

"అవి ఆయన రాయలేదని మీకెలా తెలిసింది?" అని సభలోంచి ఒకరు ప్రశ్నించారు.

"నేను రాశానుగనక," అని సమాధానం.

# ★ కర్ణోపదేశం ★

గోత్రాలు తల్లిదండ్రుల నామధేయాలు చెప్పుకోవడం ఒక అనూచాన సంప్రదాయం.

కర్ణుడు కృష్ణుని నోట తన తల్లి దండ్రుల విషయం విన్నాడు. అయినా కుంతీదేవికి సాష్టాంగ నమస్కారం చేసే సమయంలో పెంచిన తల్లిదండ్రులైన రాధాసూతుల నామధేయాలే చెప్పుకున్నాడు గాని కుంతీదేవి పేరైనా స్మరించలేదు. అది కుంతీదేవి గుండెలో పొడిచింది.

ఆమె దగ్గుత్తిక స్వరంతో మెల్లిగా మెల్లిగా ఆజన్మరహస్యం అంతా అతనితో చెప్పివేసింది.

"నాయనా! నీవు రాధ కొడుకనే అప్రతిష్ఠ ఈనాటి నుంచీ తొలగిపోతుంది! ధార్తరాష్ట్రులకు, ధర్మరాజాదులకు తగిన ప్రభుత్వం నెరపవలసిన వీరమూర్తివి కనీవే నాయనా! నీవీ విధంగా నేను చెప్పినట్టు ప్రవర్తిస్తే నా హృదయానికి ఊరట కలుగుతుంది. ఇది నీకు నీసోదరులకు నాకు శుభదాయకమైన రహస్య విషయం. నా మాట తీసివెయ్యకు నాయనా!"

ఆపైన కుంతీదేవి కంఠం గద్గదికతో స్తంభించిపోయింది. తర్వాత ఆమె అక్కడే ఆ ఇసుక తిన్నెలో అలాగే చదికిలబడిపోయింది.

ఆమె దైన్యావస్థ తిలకించగానే కర్ణుని హృదయం తరుక్కుపోయింది. నిశ్చల భాగీరథీనదీజలాలలో ప్రతిఫలించిన సప్తర్షి నక్షత్రాల ప్రతిబింబాలు నిశ్చలంగా వారి వైఖరి పరిశీలించాయి. దూరదూరంగా కీచురాళ్ళ మోత గంభీరంగా మారుమ్రోగింది.

కర్ణుడునూరుమని ఒక్క వేడి నిట్టూర్పు విడిచి పెట్టాడు:

"అమ్మా! జన్మించిన క్షణంలో నేను నీకు క్షత్రజాతి సముచితమైన సంస్కారాలకు తగిన కుమారుడుగా భాసించలేదు! ఆనాడా విధంగా నన్ను నట్టేట విడిచివేశావే! ఇక ఈనాడు నీ యెడల నా పుత్రధర్మం నిర్వర్తించవలసిందని ప్రార్థిస్తున్నావా? ఇదెక్కడి ధర్మం తల్లీ!"

కుంతీదేవి తిరిగీ ఎంతో దీనంగా అతనివైపు చూచింది. మళ్లీ కర్ణుడు సవినయంగా విన్నవించుకొన్నాడు:

"అర్జునుడు మహావీరుడని విశ్వవిఖ్యాతుడైనాడు. ఈనాడు నేను కుంతీదేవి కుమారుడనని అతని పంచన జేరితే అతనికి జడిసిపోయానని నన్నందరు గేలి చెయ్యరా?

"కౌరవుల అన్నం తిని పెరిగి పెద్దవాడనైన నేనీనాడు వారిని విడిచి వెళ్ళిపోవడం ధర్మమేనా?"

అంతలో కర్ణునికేమి స్ఫురించిందో! అతని ముఖంలో బొమముడి మూడు ముళ్లు పడింది:

"అమ్మా! నీ వెన్ని చెప్పినాసరే దుర్యోధన చక్రవర్తి సరసన నిలబడి నేను నీ కుమారులందరితోను పోరాడి తీరవలెననే నిశ్చయించుకొన్నాను. ఈ నిశ్చయానికిక తిరుగులేదు! అంతే!"

అని భాగీరథీ నదివైపవలోకించి కర్ణుడేదో ఆలోచించాడు. ఎంతో మథనపడ్డాడు. అంతలోనే అతని హృదయకోంచెం ద్రవించింది:

"అమ్మా! నీవింత శ్రమపడి నన్నీ విషయం అభ్యర్థించడానికి ఇక్కడికి వచ్చేశావు. కనక అర్జునుడు తక్క ఇంక ఇతరపాండవులెవరు నా చేత చిక్కినా వారినందరినీ సంహరించకుండా విడిచివేస్తాను. సవ్యసాచి పేరెత్తితే నాలో క్రోధాగ్నిజ్వాల రాజుకుంటూంది. నా చేతికి చిక్కితే నే నతణ్ణి సంహరించి తీరవలసిందే!

"ఒకవేళ అతడే నన్ను సంహరించినా అది నాకెంతో విఖ్యాతి కారణమే! ఈ రెండిటిలో ఏదో ఒకటి అవశ్యము జరిగి తీరవలసిందే!

నేను మిగిలినా, అర్జునుడు మిగిలినా నీకిక అయిదుగురే కుమారులనుకో! అంతే గాని నీకిక ఆరుగురు కుమారు లుండబోరు! ఇది ముమ్మాటికీ నిశ్చయం!"

ఆ మాటలు విని కుంతీదేవి అతని కట్టెదుట కుమిలి కుమిలి ఏడ్చింది:

"నాయనా! కర్ణా! దుర్విధి నిర్ణయం ఇంతే కాబోలును. ఇక నే నేమి చెయ్యగలను. సరే. అలాగే కానీ! నీవు మహాసత్యసంధుడవని పేరుకెక్కినవాడవు. నీవిచ్చిన మాటమాత్రం మరిచిపోకు సుమా!"

అని కుంతీదేవి మెల్లిగా మెల్లిగా అడుగులు వేసుకుంటూ తన భవనానికి మరలిపోయింది.

రక్తారుణమైన సూర్యబింబం భాగీరథీనదిలో ఉదయించింది. భాగీరథి అంతా ఒక రుధిరధారా మహానదిగా ప్రవహించింది. దూరదూరంగా కౌరవరాజ సౌధాగ్రంలో యుద్ధదుందుభి గంభీరంగా, నిర్విరామంగా మారుమ్రోగింది. ★


ఓం తత్ సత్



కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

"మేల్‌మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతిగాంచిన మేహ, కుష్టురోగ నివారిణి భయంకరమైన మేహవ్యాధివల్ల కష్టపడు వారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ నూనె, లేహ్యము

వల్లమేహ, ఎఱ్ఱమేహ, పొడలు, మేహరణములు, తిమ్మర్లు, మతిమాంద్యము, కుష్ఠములు, పిత్తకారికము, సూతకవ్యాధులు, వాతము, గుల్మము, తెలుపు, ఉష్ణం, గ్రంధి కాళ్లచేతులు మంటలు, రక్తబలహీనం, గజ్జి, దురద, వీర్యనష్టం మూలవ్యాధి, మలబద్ధకము మొదలైన అన్ని విధముల దురవీయ వ్యాధులను అతి సులభముగా పోగొట్టును.

40 రోజులు (1 మండలము) నూనె, లేహ్యము 6-0-0 తపాల్ ఖర్చు వేఱు వివరములకు కేట్లాగులో చూడవచ్చును

K. T. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు, 5/22, మేల్‌మాయిల్ పోస్టు (N. A. Dt.)